

పార్కులకు పూర్వ వైభవం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని అన్ని పార్కులను ఆధునీకరించి పూర్వ వైభవం తీసుకొస్తున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. గురువారం నగరంలోని ఐదవ డివిజన్ సత్యనారాయణపురంలోని ఎస్వీఆర్ పార్కు, 14వ డివిజన్ ఏసీ నగర్ లోని మాగుంట సుబ్బారామిరెడ్డి పార్కులో ఏర్పాటుచేసిన జిమ్ ఎక్విప్మెంట్, క్రీడా సామాగ్రి, అభివృద్ధి పనులను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014-19 మధ్యలో తమ ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని పార్కులను అద్భుతంగా తీర్చిదిద్దామని, అనంతరం వచ్చిన ప్రభుత్వం పార్కులను పట్టించుకోకపోవడంతో క్రీడా సామాగ్రి, పరికరాలు పనికి రాకుండా మూలకు చేరాయని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

పార్కులో పర్యటిస్తున్న మంత్రి నారాయణ

'బీద'కు 'పెద్ద'ల సభలో స్థానం దక్కేనా..!

టిడిపి క్యాడర్ ఆశగా ఎదురుచూపు -నేటి నుంచి నామినేషన్లు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, నెల్లూరు జిల్లా టిడిపికి కీలకమైన వ్యక్తి. బీద రవిచంద్ర యాదవ్‌కు పెద్దల సభలో ఈ సారి స్థానం దక్కుతుందా ? లేదా ? అనే ఉత్కంఠ ఆపార్టీ నాయకులు,కార్యకర్తలు, రాజకీయాలను పరిశీలించే వ్యక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర వ్యాపితంగా ఎంఎల్ఎ కోటా కింద ఐదు స్థానాలు ఖాళీ అయ్యాయి. వాటికి నేటి నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తున్నారు. ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న బలాల్లో టిడిపి సభ్యులకే మొత్తం సీట్లు దక్కేలా కనిపిస్తున్నాయి. జిల్లా టిడిపికి ప్రాణం పోసిన వ్యక్తుల్లో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్రలు కీలకమైన వ్యక్తులు. సుదీర్ఘకాలం నుంచి టిడిపిలోనే కొనసాగుతోన్న ఆయన పార్టీకి విదేయుడుగా పేరు తెచ్చుకున్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగిస్తే ఆబాధ్యత నిర్వహిస్తూ వస్తున్నారు. గతంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులుగా, ఎంఎల్‌సిగా పనిచేశారు. పార్టీకి క్లిష్టమైన సమయంలో జిల్లా అధ్యక్షత బాధ్యతలు తీసుకొని, ఆర్థికంగా, కార్యకర్తలకు ధైర్యమిచ్చారు. ప్రధాన నాయకులు పార్టీని వీడి వెళ్లిపోయినా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్ర టిడిపిని జిల్లాలో నిలబెట్టారని ఆపార్టీ నాయకులు చెబుతారు. గత ఎన్నికల్లో రాయలసీమ పార్టీ బాధ్యతలు తీసుకొని అక్కడ ఉన్న విభేదాలను చక్కబెట్టి విజయానికి కీలకంగా వ్యవహరించారు. అక్కడ పార్టీలో ఉన్న విభేదాలు చక్కపెట్టి అందరినీ ఐక్యంగా నిలిపారని చెబుతారు. అందులో అక్కడ మంచి ఫలితాలు రావడానికి ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిసి కోటా కింద కావలి నియోజకవర్గం నుంచి ఎంఎల్ఎ అభ్యర్థిగా బీద రవిచంద్ర, ఆయన సతీమణి జ్యోతి ఎవరో ఒకరు పోటీ చేస్తారనే ప్రచారం సాగింది. సామాజిక పరిస్థితుల నేపథ్యంలో కావ్య కృష్ణారెడ్డి పోటీ చేయాల్సి వచ్చింది. పార్టీ అధికారంలోకి వస్తే ఎంఎల్‌సి ఇస్తామని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చినట్లు సమాచారం. ఇటీవల ఆయన సోదరులు బీద మస్తాన్‌రావు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఆయనకు రాజ్యసభ టికెట్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రవిచంద్రకు ఇస్తారా అనే అనుమానం కొందరు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. జిల్లాలో పార్టీకి కష్టకాలంలో జీవంగా నిలిచిన రవిచంద్రకు ఇవ్వాలని జిల్లాలోని కొందరు నేతలు డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేయడం, ఆలస్యం కావడం పరిపాటే. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తన టికెట్ కోసం అధినేత వద్ద యుద్ధమే చేయాల్సి వచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఉన్న ఐదు స్థానాల్లో ఇప్పటికే జనసేన నుంచి నాగబాబు, మరో నాయకులు వర్మ పేర్లు ఖరారైనట్లు సమాచారం. బిసి కోటా కింద ఎంఎల్‌సిగా పనిచేసిన జెండా కృష్ణమూర్తి మళ్లీ స్థానం ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. జరగకపోతే బిసి కోటా కింద బీద రవిచంద్ర పేరు ఒకేలా కనిపిస్తోంది. లేదంటే 2026లో ఖాళీ కానున్న 18 స్థానాల్లో వస్తుందని చెబుతున్నారు. ఇటీవల వరకు తన కుమారుడు వివాహ హడావుడిలో ఉన్న రవిచంద్ర ఇటీవల విజయవాడలో సిఎం చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌ను కలిసి తమ అభ్యర్థాన్ని పరిశీలించాలని కోరినట్లు తెలిసింది. నేటి నుంచి నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుండడంతో తనకు అవకాశం కల్పించాలని కోరడానికి గురువారం విజయవాడ పయనమయ్యారు. తమ నాయకుడికి ప్రాధాన్యత క్రమంలో ఈ దఫా ఎంఎల్‌సి దక్కితే విధేయతకు పట్టం కట్టినట్లు ఉంటుందని ఆపార్టీ నేతలు, కార్యకర్తలు అంటున్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఏం నిర్ణయం తీసుకుంటారో చూడాలి. ఇప్పటికే బీద రవిచంద్ర పేరు ఖరారుచేసినట్లు పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. ఇస్తే ఇప్పుడు లేదంటే 2026 వరకు ఆగాల్సిందేనని చెబుతున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.



బీద రవిచంద్ర

8 నుంచి 17వ తేదీ వరకు

సిపిఎం ప్రజా చైతన్య యాత్రలు

ప్రజాశక్తి-నెల్లూరు

ఈనెల 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నెల్లూరు సిటీ నియోజకవర్గంలో సిపిఎం ప్రజా చైతన్య యాత్రలు చేపడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బాలాజీ నగర్ లోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్‌లో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం.రమేష్, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు,నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. మార్చి 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నెల్లూరు సిటీ నియోజకవర్గంలో సిపిఎం ప్రజా చైతన్య యాత్రలు చేపడుతున్నామన్నారు. స్థానిక సమస్యలను, ప్రజల ఇబ్బందులను ప్రభుత్వ అజెండాగా మార్చే లక్ష్యంగా ఈ ప్రజా చైతన్య యాత్రలు చేపట్టామన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రచార ఆర్భాటాలు, వినసొంపు అయిన నినాదాలతో కాలం గడుపుతున్నారన్నారు. చిన్న చిన్న సమస్యల సైతం పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టిడ్కో గహాలు, జగనన్న ఇల్లు లబ్ధిదారులకు నేటికీ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. వివిధ రకాల సర్వేల పేరుతో సంక్షేమ పథకాలలో కోత విధించేందుకు పూనుకుంటున్నారని అన్నారు. సూపర్ సిక్స్ అని పేరు నినాదానికే పరిమితమైందన్నారు. మంచినీళ్ల,దోమలు, డ్రైనేజీ, విష జ్వరాలు, వీధిలైట్లు,రేషన్ కార్డులు,పింఛన్లు,ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు అలాంటి సమస్యలు అనేకసార్లు అధికారులకు విన్నవించుకుని పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటు న్నారన్నారు. భారీ కాంట్రాక్టులు, లక్షల కోట్లు పై ఉన్న శ్రద్ధ సామాన్య ప్రజలపై ప్రభుత్వానికి లేకుండా పోయిందన్నారు. నగరంలో పెన్నా నది ప్రవహిస్తున్నప్పటికీ మున్సిపల్ కొళాయిలలో ఒక్కచోట కూడా తాగేందుకు సురక్షితమైన నీరు సరఫరా కాకపోవడం సిగ్గు పడాల్సిన విషయం అని అన్నారు. అనేక రోజుల నుండి మురుగునీరు ప్రవహిస్తున్న పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు .క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ప్రజలందరినీ కదిలించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా చైతన్య యాత్రలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మస్తాన్ బి పి సూర్యనారాయణ నగర కమిటీ సభ్యులు బిపి నరసింహ మూలం ప్రసాద్, షేక్ రషీద్,కత్తి పద్మ, అత్తిమూరు శ్రీనివాసులు, షేక్ జాఫర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

సహకార సంఘాలను పటిష్టపరచాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని వ్యవసాయ , పాడి , మత్స్య సహకార సంఘాలను పటిష్టపరిచి సభ్యులకు మరింత మెరుగైన సేవలందించాల్సిందిగా కలెక్టర్ ఓ ఆనంద్ కోరారు.గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా సహకార అభివద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సహకార రంగం ద్వారా ఇప్పటివరకు సాధించిన అభివద్ధిని జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్లో సూచించిన విధంగా 'సహకారం ద్వారా సమద్ధి' స్ఫూర్తిగా సహకార సంఘాలను బలోపేతం చేయాలన్నారు. కంప్యూటరీకరించిన వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో మాన్యవల్ విధానం లో లావాదేవీలు నిర్వహించరాదని కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా పిఎసిఎస్ సంఘాలు కవర్ చేయని గ్రామపంచాయతీల్లో నూతనంగా బహుళ ప్రయోజన పిఎసిఎస్ సంఘాలు, పాడి, మత్స్య సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అర్హత కలిగిన అన్ని పిఎసిఎస్ లలో పెట్రోల్ బంకులు ఎల్పిజి గ్యాస్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. డిసిసి బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు, నాబార్డ్ డీడీఎం డాక్టర్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఒ ఆనంద్

వరి పంటకు మద్దతు ధర కల్పించాలి

ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-నెల్లూరు

రైతులు తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి గురవుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించింది. నాయకులు మాట్లాడుతూ జిల్లాలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. రైతులు పండించిన పంట తాలుకా ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం 300 కొనుగోలు సెంటర్లు ప్రారంభించి, ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించిందన్నారు. ఈ ప్రకటన కేవలం కాగితాలకు, మాటలకు మాత్రమే పరిమితం అయిపోయిందని ఆచరణలో ఇంతవరకు ఏ కొనుగోలు సెంటర్లో ఒక్క గింజ కూడా కొన్న దాఖలాలు లేవన్నారు. రైతు సంఘం తరఫున అనేక కొనుగోలు కేంద్రాలను సందర్శించినప్పుడు, అక్కడ బ్యాంకు గ్యారంటీ లేకపోవడం, తేమ శాతం పరిశీలించే మిషన్లు లేకపోవడం వంటి సమస్యలు తాము గుర్తించామన్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకుని దళారులు మిల్లర్లు ఒక పుట్టును 17 లేదా 18 వేల రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. గత ఏడాది ఇదే సమయంలో ఒక పుట్టును 23 వేల రూపాయలకు కొనుగోలు చేశారు. ఇప్పుడు రైతులు ఒక్క పుట్టు మీద సుమారు 5,000 రూపాయల నష్టాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. ఉత్పత్తి ఖర్చులు గత సంవత్సరంతో పోలిస్తే ఎకరాకు సుమారు 5,000 రూపాయలు పెరిగినవి. ఈ పరిస్థితిలో, ఎకరాకు కనీసం మూడు పుట్లు అయినా, రైతులు సుమారు 15,000 రూపాయల అదనపు పెట్టుబడి 5,000 రూపాయల నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ఒక్క సంవత్సరంలోనే మన జిల్లాలో 15 లక్షల పుట్లు ధాన్యం ఉత్పత్తి కారణంగా రైతులు సుమారు 1,000 కోట్ల రూపాయల నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ధరల స్థిరీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 300 కోట్లు ప్రకటించిందని, అయితే ఈ మొత్తం ఏ మూలకు సరిపోదని కనీసం రూ.3 వేల కోట్లు నిధులు బడ్జెట్‌లో కేటాయించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు, ఉపాధ్యక్షులు సిహెచ్ రాజగోపాలు, ఎల్ ప్రసాద్, కమిటి సభ్యులు మెహన్‌రావు, ఎన్.స్వరాజ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం నాయకులు

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సమీపంలో ఆర్‌టిసి బస్సుకు ప్రమాదం తృటిలో తప్పిది.50 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఆర్‌టిసి బస్సు కందుకూరు సిటిఆర్ఐ వద్ద రోడ్డు ప్రమాదానికి గురువారం గురైంది. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు డిపో నుంచి బయలుదేరిన బస్సు ఆలా వారి కళ్యాణమండపం దగ్గర అదుపు తప్పింది. ఒంగోలు వెళ్తున్న ఆర్‌టిసి బస్సు కొత్తగా నిర్మిస్తున్న జాతీయ రహదారిపై అదుపుతప్పి రోడ్డు దిగి ఓ పక్కకు ఒరిగింది. దీంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు.

ప్రమాదానికి గురైన ఆర్‌టిసి బస్సు

'నారాయణ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : ఒంగోలులోని భాగ్యనగర్‌లో ఉన్న నారాయణ ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం జరిగిన కహానియాన్కా కార్వాన్ స్టోరీ పోటీలలో ప్రకాశం జిల్లాలో ఉన్న 10 నారాయణ పాఠశాలల ఈ కిడ్స్ విద్యార్థులందరికీ స్టోరీ కాంపిటేషన్ నిర్వహించారు.కందుకూరు నారాయణ ఒలంపియాడ్ ఈ కిడ్స్ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచారు. ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా నారాయణ పాఠశాలల ఎజిఎం పెద్దిరెడ్డి, ఆర్ అండ్ డి హెడ్ అరబీ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. స్టోరీ పోటీలలో పాల్గొని కందుకూరు నారాయణ ఈ కిడ్స్ విద్యార్థులు నర్సరీ విభాగంలో తబ్సీరా మొదటి స్థానం పి పి వన్ నుండి సౌ న్విత పాల్ మూడో బహుమతి ,పిపి 2 నుండి చేయి అకిరానందన్ రెండో బహుమతి పొందారు. స్టోరీ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కేఎం సుభాని అభినందించారు.క్లస్టర్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి , ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీ ఉన్నారు.

ప్రతిభ కనబరిచిన చిన్నారిని అభినందిస్తున్న దృశ్యం

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రకతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు వ్యవసాయ అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఓ ఆనంద్ పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్-2025 అమలపై కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో అమలు చేయాల్సిన కార్యక్రమాలను ప్రకతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మాలకొండయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి వివరించారు.అనంతరం ప్రకతి వ్యవసాయం ద్వారా కలిగే లాభాలను తెలిపే పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రకతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మాలకొండయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు ఉన్నారు.

మద్దతు ధర కల్పనలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ధాన్యానికి మద్దతు ధరను అందిస్తామని ప్రభుత్వం ప్రక టనలు చేస్తుందే తప్ప ఆ ధరను కల్పించడంలో చొరవ చూపడం లేదని రైతులు వాపో తు న్నారు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన ధా న్యానికి గిట్టుబాటు లభించక పోవడంతో తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సిన దుస్థితి దాపురించింది. ప్రస్తుతం మా ర్కెట్ ధర పుట్టి 17 వేల నుంచి 17, 300 వరకు ఉంది. ఈ ధరకు ధాన్యాన్ని విక్రయిస్తే రైతులు నష్టపోవాల్సి వస్తుంది. ఎందుకంటే కోతలకు వచ్చే సరికి ఒక ఎ కరాకు రూ. 35 వేల నుంచి రూ. 40 వేలు పెట్టుబడి పె ట్టాల్సి వస్తోంది. బాగా పండితే ఎకరాకు 3-4 పుట్లు ది గుబడి వస్తుంది. పెరిగిన వ్యవసాయ ఖర్చులను పరిగ ణలోకి తీసుకొంటే పుట్టి ధాన్యం ధర ఎక్కువ తక్కువగా రూ. 20 వేలు పలికితే తప్ప స్వంత రైతుకు గిట్టుబాటు ల భించే ప రిస్థితి లేదు. కౌలు రైతుల ప రిస్థితి అగమ్య గోచరంగా ఉంది.



మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతాం..

ప్రజాశక్తి-నెల్లూరు

నగర నియోజకవర్గంలోని 48 పాఠశాలలను అన్ని రకాలుగా బలోపేతం చేసి రాష్ట్రంలోనే మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని విద్య, సంక్షేమ వార్డు కార్యదర్శులతో మంత్రి నారాయణ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు చేసే విధులు, వారి సమస్యలను ఆలకించి మరింత మెరుగ్గా ప్రజలకు సేవలందించేందుకు సూచనలు అందించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 34 ప్రాథమిక పాఠశాలలు, ఒక ప్రాథమికోన్నత పాఠశాల,13 ఉన్నత పాఠశాలలు కలిపి మొత్తం 48 పాఠశాలల్లోని 304 తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి తరగతికి ఒక ప్రత్యేక టీచరు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారురాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణాన్ని రాబోయే మూడు సంవత్సరాల్లో కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. ఇందుకు అవసరమైన విధులను వివిధ రకాల రుణాల ద్వారా సేకరిస్తామని, తిరిగి వాటిని రాజధాని భూమి విలువలతో తీర్చివేస్తామన్నారు. ఆ విధంగా రాజధాని నిర్మాణాన్ని సెల్ఫ్ ఫైనాన్సుడ్ ప్రాజెక్టుగా గతంలోనే తీర్చిదిద్దామన్నారు. రాష్ట్ర ప్రజలు వివిధ రకాల పన్నుల ద్వారా చెల్లించే మొత్తాలను రాజధాని నిర్మాణానికి వినియోగించమని స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, అడిషనల్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, జిల్లా విద్యా శాఖ అధికారి బాలాజీ రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి నారాయణ

వరి పంట ధ్వంసం

బిపిసిఎల్‌పై రైతు ఆగ్రహం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వారం రోజుల్లో కోతకు వచ్చే వరి పంటను ధ్వంసం చేసి న భారత్ పెట్రోలియం సంస్థపై బాధిత రైతు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధిత రైతు దోర్నాదుల శ్రీనివాసు లు ఆవేదన మేరకు వివరాలిలా వున్నాయి. ముత్తుకూ రు మండలం ఆదాని కష్ణపట్నం పోర్టు నుంచి తోటపల్లి గూడూరు మండలం మీదుగా హైదరాబాదుకు భారత్ పెట్రోలియం గ్యాస్ పైప్ లైన్ నడపుతున్న విషయం తె లిసిందే. ఈ క్రమంలో పేదూరు గ్రామంలో మరో వారం రోజుల్లో కోతకు వస్తున్న రైతు శ్రీనివాసులు పంట ధ్వంసమైంది. రైతు శ్రీనివాసులు ఆవేదనను, పరిస్థితి ని కూడా పట్టించుకోకుండా, అర్థం చేసుకోకుండా పంట ను తొక్కిస్తూ, ఇష్టం వచ్చినట్లు చేస్తున్న భారత్ పెట్రోలి యం సంస్థ ప్రతినిధులపై మండిపడుతున్నారు. కోతలు అయిన తర్వాత పైపులైన్ వే సుకోవాలని ప్రాధేయపడినప్పటికి భారత్ పెట్రోలియం సంస్థ ప్రతి నిధులు ససేమీరా అంటున్నారని రైతు శ్రీని వాసులు తెలిపారు. ఈ నేప థ్యంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు జోక్యం చే సుకొని నష్టపరిహారం ఇప్పించాలని బాధిత రైతు శ్రీని వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ధ్వంసమైన వరి పంట

యర్రారెడ్డిపాలెం ఇళ్ల సమస్యలపై అసెంబ్లీలో చర్చ

ఎంఎల్ఎ 'ఇంటూరి'కి గ్రామస్తుల కృతజ్ఞతలు

ప్రజాశక్తి - లింగసముద్రం

మండలంలోని యర్రారెడ్డిపాలెం గ్రామస్తులు గత కొన్నేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం అసెంబ్లీలో ప్రస్తావించారు. యర్రారెడ్డి పాలెం గ్రామస్తులు నివాసముంటున్న నివాసాలు గ్రేజింగ్ పోరంబోకు భూముల్లో ఉన్నాయి. దీనివల్ల ఎలాంటి రిజిస్ట్రేషన్లు గానీ, అమ్మకాలు, కొనుగోళ్లు జరగడం లేదు. దీంతో పొజిషన్ సర్టిఫికెట్ తీసుకొని ప్రభుత్వం ఇచ్చిన పక్కా గహాలు కట్టుకోవాలన్న సాధ్యపడటం లేదు. ఈ సమస్య గత కొన్నేళ్ల నుంచి ఉన్నా పరిష్కారానికి అటు పాలకులు గానీ, ఇటు అధికారులు గానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిష్కారానికి నోచుకోలేదు. దీంతో ఇటీవల గ్రామానికి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు దష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన అసెంబ్లీలో ప్రస్తావించి సమస్య పరిష్కారానికి కషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సమస్యను వివరించి తక్షణమే పరిష్కరించాలని రెవెన్యూ శాఖ మంత్రిని కోరారు. తమ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి ఎంఎల్ఎకు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉట్లపల్లి మాధవరావు,టిడిపి నాయకులు రాజారపు మాలకొండయ్య, గ్రామస్తులు కతజ్ఞతలు తెలిపారు. పెద్దపవని గ్రామంలో అక్రమ రిజిస్ట్రేషన్ ద్వారా లక్షల రూపాయల విలువైన భూములను ఆక్రమించుకున్నారని ,వెంటనే రిజిస్ట్రేషన్ ను రద్దుచేసి అందుకు సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖా మంత్రిని కోరారు.

ఎంఎల్ఎ ఇంటూరికి కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

రక్తదానం మిన్న

ప్రజాశక్తి-కందుకూరు : ఒంగోలు కిమ్స్ హాస్పిటల్లో ఒక పేషెంట్ కి హార్ట్ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా ఎబి గ్రూపు రక్తము అవసరం అని తెలుసుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యుడు కందుకూరు పట్టణం పోతురాజు మిట్టకి చెందిన షేక్ మౌలాలి స్పందించాడు. ఒంగోలు వెళ్లి రక్తదానం చేశాడు. మౌలాలికి పేషెంట్ తరుపు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధురాలికి చేయూత

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఉప్పుచెరువులో నివాసముంటున్న భర్త, పిల్లలు లేని పేద వద్ధురాలికి బియ్యం, నిత్యావసర సరుకులను, అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవారత్న డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు. కొణిజేటి అనిల్ కుమార్ (విజయ బాలాజీ సప్లయర్స్) శారదా మెడికల్స్ వారి మిత్రబందం సహకారంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.కొణిజేటి అనిల్ కుమార్, జి చిన్న అల్లూరయ్య పాల్గొన్నారు.

మహిళలకు అవగాహన

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలోని తేట్టు పంచాయతీ పరిధిలో ఉన్న మోచ ర్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మోచర్ల ఎస్సీ కాలనీలో బ్యాంకు మేళా గురించి మహిళలకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కామేశ్వరి మాట్లాడారు. అన్ని వర్గాల మహిళలు ఉన్నత విద్య, విధానాల గురించి తెలుసుకోవాలని, జీవనోపాధి కోసం చిన్న చిన్న కుటీర పరిశ్రమలు పెట్టుకొని ఎలా జీవించాలో వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్, కామేశ్వరి గ్రామ మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - లింగసముద్రం

మండలంలోని తిమ్మారెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్ విద్యార్థుల సైన్సు ప్రాజెక్టులు జిల్లా ఇన్స్పైర్ మనక్ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ఎంపిక అయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ షేక్ మహమ్మద్ హఫ్తార్ తెలిపారు. గురువారం విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. 10వ తరగతి విద్యార్థిని పాలంకి లిఖిత, 8వ తరగతి విద్యార్థి పైడాల నవలోకేష్ జిల్లా స్థాయిలో వారి సైన్సు ప్రాజెక్టులు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వారు ప్రాజెక్టులు రూపొందించడంలో గైడ్ టీచర్లుగా వ్యవహారించిన ఎన్.అన్నపూర్ణకి,యం.కళ్యాణికి కతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు, ఉపాధ్యాయుల అభినందిస్తున్న ప్రిన్సిపల్

సచివాలయాల్లో తనిఖీలు

ప్రజాశక్తి -లింగసముద్రం : మండలంలోని పెద్దపవని, చిన్నపవని సచివాలయాలను గురువారం ఎంపిడిఓ కట్టా శ్రీనివాసులు తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు.బుక్ సిబ్బంది అందరూ బయోమెట్రిక్ గుర్తించారు. సచివాలయ సిబ్బంది చేత అన్ని సర్వేలు సకాలంలో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి, వివిధ పనులపై సచివాలయాలకు వచ్చే వారికి సకాలంలో పనులు చేసేలా అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం పెద్దపవని గ్రామంలో డంపింగ్ యార్డ్ నిర్వహణ కోసం 15వ ఆర్థిక సంఘం నిధుల నూతనంగా వేస్తున్న బోరును ఆయన ప్రారంభించారు.

తడి పొడి చెత్త సేకరణ

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలో 16 గ్రామ పంచాయతీలలో 10 ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్లు చెత్త సంపద తయారీ కేంద్రాలుగా తయారైనట్లు ఎంపిడిఓ కట్టా శ్రీనివాసులు తెలిపారు. ప్రజలందరూ సహకరించి తడి చెత్త పొడి చెత్త తీసుకోవడానికి గ్రామాలలో క్లాక్ మిత్రాలు ను ఏర్పాటు చేసామన్నారు. మిత్రుల సహకారంతో ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్ కి తడి పొడి చెత్త చేర్చడం జరుగుతుందని, మండలంలో ఆరు ఎస్‌డబ్ల్యూ పిసి సెంటర్లు రిపేర్‌లో ఉన్నాయని,అవి కూడా త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ట్రై సైకిల్స్ రిపేరుకు గురయ్యాయని, వాటిని బాగు చేయిస్తామన్నారు. ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్లు నిర్వహించేందుకు కొండాపురం మండలం గొట్టి గుండాలలో మార్చి 5న క్లాప్ మిత్రులకు పంచాయతీ కార్యదర్శులకు ఇఒపిఆర్‌డిలకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారని. ఈ శిక్షణ తరగతుల్లో పూర్తిగా తడి చెత్త పొడి చెత్త డంపింగ్ యార్డ్ కు తరలించి వేరు చేసి చెత్త నుంచి సంపద తయారు చేయుట తెలుసుకున్నారని తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెల్లూరు సహాయ మలేరియా అధికారి వి. నాగార్జున రావు తనిఖీ చేశారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఆయన ల్యాబ్ ,రికార్డులను తనిఖీ చేశారు. రక్త నమూనా పరీక్షలను సకాలంలో పరీక్షించి రోగులకు మంచి క్వాలిటీ ఫలితాలను త్వరితగతిన అందజేయాలని తెలిపారు. ముత్యాలపాడు సచివాలయంలో జరుగుతున్నటువంటి ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్య కార్యకర్తలకు సూచనలు చేశారు.

సర్వేల విషయంలో నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-కోవూరు: సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రభుత్వం ఇచ్చిన సర్వేలను సకాలంలో పూర్తిచేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం సచివాలయంలో ఆయన సచివాలయ ఉద్యోగులతో గురువారం . ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రభుత్వం పలు రకాల సర్వేలను పారదర్శకంగా చేపట్టాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. దీని ప్రకారం సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు వారికి కేటాయించిన ప్రాంతాల్లో ఈ సర్వే కార్యక్రమాన్ని సకాలంలో పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సర్వేల విషయంలో నిర్లక్ష్యం చేసే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ సమీక్షలో పంచాయతీ కార్యదర్శి ప్రసాదావు, పాల్గొన్నారు.

గుడ్ టచ్..బ్యాడ్ టచ్‌పై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు: ఉన్నత పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిని గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని ట్రైనీ డిఎస్‌పి శివప్రియ అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు గురువారం ప్రధానోపాధ్యాయులు యూన్సీ రాణి, ఫిజికల్ డైరెక్టర్ దేవికతో కలిసి పోలీసేష్టన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ట్రైనీ డీఎస్పీ శివప్రియ విద్యార్థులకు పోలీస్ శాఖలో విధులు ఏ విధంగా ఉంటాయి.. ఏ విధంగా ఫిర్యాదు తీసుకోవాలని అనే విషయాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థినులు ఇంటి నుంచి ఏ సమయంలో బయటకు వచ్చినా..ఎక్కడికి వెళ్లినా ఈ నిఘా కెమెరాలో వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థిని ఒక లక్ష్యాన్ని ఎంచుకుని. దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు..

మాట్లాడుతున్న ట్రైనీ డిఎస్‌పి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-విడవలూరు :మండల పరిధిలోని ముదివర్తి గ్రామ పరిధిలోని గాంధీ గిరిజన కాలనీ వద్ద గురువారం గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు కావడంతో స్థానికులు గమనించి విడవలూరు పోలీస్ స్టేషన్ సమాచారం అందించారు. సమాచారం అందుకున్న విడవలూరు ఎస్సై నరేష్ యాదవ్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని 108 ద్వారా చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. గాయపడిన వ్యక్తి ఎర్ర షాటు బ్లూ కలర్ టీ షర్టు ధరించి ఉన్నాడు. కుడి చేతి పై పచ్చబొట్టుతో పురుషోత్తం అని రాసుకొని ఉన్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు ఇతను ఆచూకీ తెలిసినవారు విడవలూరు ఎస్ఐ నరేష్ ఫోన్ నంబర్ 94407 96326 కు సమాచారం అందించాలని కోరారు.

శిలాఫలకాలు మార్చడం సరికాదు

ప్రజాశక్తి-బిట్రగుంట: శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం లో వైసిపి మాజీ శాసనసభ్యుల రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి శిలాఫలకాన్ని మార్చడం సరికాదని మండల వైసీపీ అధ్యక్షుడు మద్ది బోయిన వీర రఘు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అమరాబచ్చు చారిటబుల్ ట్రస్ట్ వారి దాతృత్వంతో శ్రీ స్వామి వారి కార్యాలయం, అన్నదాన సత్రం నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమం మార్చి ఒకటి 2023న శంకుస్థాపన చేశారు.ఈ కార్యాలయ భవనా నిర్మాణం 19 ఫిబ్రవరి 2024న అప్పటి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు పాల్గొన్నారు. దేవాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో శిలాఫలకాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుత దేవాదాయ శాఖ వారి అత్యుత్సాహంతో ఆనాడు వేసినటువంటి శిలాఫలకాలను చాటుగా అమర్చి ప్రస్తుత శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఈ భవనాన్ని ప్రారంభించినట్టుగా శిలాఫలకం వేయడం ఎంతవరకు సబవని ప్రశ్నించారు.

బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా ముస్తాబైంది. మార్చి 9నుంచి 15 తారీకు వరకు వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. బ్రహ్మోత్సవాలకు దేశ విదేశాల నుండి ఇతర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఆలయ ఏర్పాట్లు కావలి శాసనసభ్యుల కావ్య కష్ణారెడ్డి పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారుల సమన్వయం చేసుకుని కార్య నిర్వహణ అధికారి ,ఆలయ కమిటీ చైర్మన్ దగ్గరుండి పనులను పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. ఎండాకాలం దష్టిలో ఉంచుకొని భక్తుల సౌకర్యాల కోసం ఆలయ లో చలువ పందిర్లు, చలివేంద్రాలను, టాయిలెట్స్, మజ్జిగ ప్యాకెట్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సంవత్సరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని, వారికి అవసరమైన అన్ని వసతులు ఏర్పాట్లును సంబంధిత అధికారులు చూస్తున్నారని, ఆలయ నిర్వహణ అధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు.

పేదలకు అండగా ఉంటాం

.ప్రజాశక్తి-ఇందుకూరుపేట: పేదరిక నిర్మూలనే ధ్యేయంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్ల మల్లికార్జున్ తెలిపారు. గురువారం అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని ముదివర్తిపాలెం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు సిఘాకొల్లు నాగరాజు, కైలాసం శ్రీనివాసులు రెడ్డిలు విచ్చేసి విద్యార్థులకు పరీక్షకిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్ఫూర్తితో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలో అన్ని పాఠశాలలకు కలిపి 418 కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు.590 పైన మార్కులు సాధించిన విద్యార్థులకు 25 వేల రూపాయలు నగదు బహుమతిగా అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం, అప్పాని శ్రీనివాసులు, రవి నాయుడు, ఇస్మాయిల్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

రైతన్నలకు అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి-బిట్రగుంట: ఆంధ్రలో నాడు-నేడు..భవిష్యత్తులో ఇంకెప్పుడైనా రైతన్నలకు అండగా నిలిచే ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ మనదే అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు.గురువారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ రైతన్నలకు గత వైసీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా మోసం చేసిందని, దీంతో ఆంధ్రరాష్ట్రంలోని రైతన్నలను జగన్ మోహన్ రెడ్డిను ఓడించేందుకు కంకణం కట్టుకొని, కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో,చంద్రబాబు నాయుడుపై విశ్వాసంతో భారీ స్థాయిలో కూటమి అభ్యర్థులైన తమను గెలిపించారన్నారు.వారి కోసం కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటి సి.ఎం. పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తున్నారన్నారు.

సరస్వతి విగ్రహం ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జ్యోతి డెవలపర్స్ నిర్వాహకులు ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు మండలం కోన సముద్రం గ్రామానికి చెందిన కన్నమనేని నాగేశ్వరావు దాతృత్వంలో ఆత్మకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. ఆత్మకూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహ ఏర్పాటుకు పాఠశాల అధ్యాపకులు ఆత్మకూరుకు చెందిన టిడిపి రాష్ట్ర నాయకురాలు పులిమి శైలజా రెడ్డిని దాతల సహాయం కోసం కోరగా వారు కన్నమనేని నాగేశ్వరావు సరస్వతి విగ్రహం ఏర్పాటు విషయం తెలిపారు. వెంటనే నాగేశ్వరావు దాతత్వంతో రూ.1.20 లక్షల సొంత ఖర్చుతో విద్యార్థుల కోసం చదువుల తల్లి సరస్వతి విగ్రహాన్ని పాఠశాలలో ఏర్పాటు చేయించారు.. విగ్రహం ఏర్పాటు చేసి పులిమి శైలజ రెడ్డితో పాటు డి సి పల్లి గ్రామానికి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సరస్వతి దేవి విగ్రహావిష్కరణ గావించారు. పాఠశాలలో విగ్రహాన్ని ఆవిష్కరించి విద్యార్థులచే సరస్వతి పూజ కుంకుమార్చన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయ బందం విద్యార్థులు, హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు నాగేశ్వరావును విగ్రహ ఏర్పాటుకు సహకరించిన పులిమి శైలజ రెడ్డి, శ్రీనివాసులకు విద్యార్థులు పాఠశాల అధ్యాపకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని సత్కరించారు. పలు కార్యక్రమాల కారణంగా ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాలేకపోయానని ఇకముందు ఈ పాఠశాలకు ఎటువంటి సహాయం అవసరమైన తాను చేస్తానని విగ్రహ దాత నాగేశ్వరావు పాఠశాల సిబ్బందికి ఫోన్ ద్వారా తెలిపారు.

మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి


కావలిలో

బిట్రగుంట

బుచ్చిరెడ్డిపాలెంలో

ప్రజాశక్తి-కావలి.: సమాజంలో మహిళలు మహిళల చట్టాలపై అవగాహన పెంచుకొని రక్షణ పొందాలని కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాల కొండారెడ్డి పేర్కొన్నారు. గురువారం కావలి పట్టణంలోని వాయునంద న ప్రెస్ వీధిలోని అంగన్వాడీ కేంద్రాల సముదాయంలో మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళా చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాలకొండా రెడ్డి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి అని అలాగే ప్రతి వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకొని, తద్వారా రక్షణ పొందాలని కోరారు. బాల్య వివాహాలను నివారించి, ఆడ పిల్లలకు18, యువకులకు 21 వయసు వచ్చిన తరువాతనే వివాహాలు జరిపించాలని కోరారు . మహిళలకు ఆస్తి హక్కు చట్టం, వరకట్నం నిషేధ చట్టంపై అవగాహన పెంచుకోవాలని కోరారు,లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సలహాలు పొందాలని కోరారు. కార్య క్రమంలో మహిళా పోలీసులు సౌమ్య, సుప్రియరెడ్డి మాట్లాడుతూ, బాలికలకు 1098, మహిళలకు 181 హెల్ప్ లైన్ ద్వారా రక్షణ పొందాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రాజ్యలక్ష్మి, పద్మ, లక్ష్మీ, నాగమణి, మహిళ అభ్యుదయానికి కృషి చేయాలనీ కోరారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మహిళల జీవన ప్రమాణాలు మెరుగుప రచడంలో మెప్మా పాత్ర కీలకమని నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా అన్నారు.బుచ్చిరెడ్డిపాలెం పట్టణం నగర పంచాయతీ కార్యాలయం నందు మెప్మా సంస్థ గిన్నిస్ బుక్ రికార్డు సాధించి అంతర్జాతీయ గుర్తింపు పొందినందుకు గురువారం మెప్మా సిబ్బంది చైర్ పర్సన్ సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పొదుపు మహిళలకు జీవన ఉపాధి కల్పించి ఉన్నత స్థాయికి చేరేందుకు మెప్మా చేస్తున్న కషి కీలక మన్నారు. మెప్మా సంస్థ గిన్నిస్ బుక్ రికార్డు సాధించినందుకు ఆమె హర్షం వ్యక్తం చేశారు. పొదుపు మహిళలు మెప్మా సహకారంతో వ్యాపారాలతో ముందుకు సాగుతూ ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ, మెప్మా సీఈఓ నర్మదా, పట్టణ ఆర్ పిఐ లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు అదనపు సి, డి ,పి ,ఓ శారద ఆధ్వర్యంలో బోగోలు మండలం. కోవూరు పల్లి గిరిజన కాలనీలోని అంగన్‌వాడీ పాఠశాలలో మహిళలకు విద్య ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.అనంతరం మహిళలకు ఆటలుపోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో బోగోలు సూపర్‌వైజర్ కోటేశ్వరి, సుప్రజ, అనూష, ప్రమీల పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు నిధుల కొరత లేదు

ప్రజాశక్తి-కోవూరు

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ఇప్పుడిప్పుడే ప్రారంభం అవుతున్నాయని, రైతులు పండించిన పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వచ్చేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని సివిల్ సప్లయిస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మంజీర్ జిలానీ సామూన్ అన్నారు. కోవూరు మండలం, పాటూరు, ఇనమడుగు, రైతు సేవా కేంద్రాల్లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం జాయింట్ కలెక్టర్ కార్తీక్ తో కలిసి ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతు సేవా కేంద్రంలో ఉన్న ఉద్యోగులతోనూ, రైతులతోనూ ప్రత్యేకంగా మాట్లాడారు. అసలు రైతు సేవా కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రైతులకు ఏ విధంగా సేవలు అందిస్తారు.. తేమ శాతాన్ని ఏ విధంగా పరిశీలిస్తారు.. షెడ్యూలింగ్ నక్రమంగా చేస్తున్నారా లేదా అనే విషయాలను ఆయన ఉద్యోగులను ప్రశ్నించి అడిగి తెలుసుకున్నారు. రైతులు పండించిన ధాన్యంలో తేమశాతం 17 ఉంటే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర తప్పనిసరిగా వస్తుందన్నారు. జిల్లాలో సుమారు 10 లక్షల మెట్రిక్ టన్నులు ఈ సీజన్లో వస్తాయని వ్యవసాయ శాఖ అంచనాలు వేసిందన్నారు. ప్రస్తుతానికి 300 మెట్రిక్ టన్నులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించామని తెలిపారు. మిల్లర్లు, రైతులతో ప్రత్యేక సమావేశం రైతులు మిల్లర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తేలికపాటి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా జాయింట్ కలెక్టర్ కార్తీక్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా సివిల్ సప్లయిస్ ఎండీ సూచించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు కేంద్రానికి సంబంధించి వ్యవసాయ సివిల్ సప్లయిస్, సహకార శాఖలు ప్రత్యేకంగా సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు. రైతు సేవా కేంద్రంలో ధాన్యానికి వేసిన తేమ శాతం కరెక్ట్ అని, దాని ద్వారానే రైతుకు నిధులు రావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఆయన వెంట డీసీవో గురప్ప, జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి, కోవూరు తహశీల్దార్ నిర్మలానందబాబా, ఎఎస్‌వి అంకయ్య, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ బాలకోటమ్మ, వ్యవసాయ సహాయ సంచాలకులు సుజాత, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, సొసైటీ సీఈఓ గోవర్ధన్‌రెడ్డి, కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్, తదితరులున్నారు.

మాట్లాడుతున్న మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మంజీర్ జిలానీ సామూన్

పది పరీక్షలు ప్రశాంతంగా జరగాలి

ప్రజాశక్తి-కావలి: రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17వ తేదీ నుండి జరిగే పదవ తరగతిపరీక్షల ను విద్యార్థులు సజావుగా రాసే విధంగా అన్ని సాకర్యాలు కల్పించాలని కాంపెయిన్ ఎగైనెస్ట్ చైల్డ్ లేబర్ (సి.ఎ.సి.ఎల్.) నెల్లూరు జిల్లా కన్వీనర్ మహ్మద్ అబ్దుల్ అలీం స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు షేక్ ఖాదర్ బీ, వినయ్ కుమార్ లతో కలిసి గురువారం కావలి లోని జిల్లా ఉప విద్యాశాఖాధికారి హరిప్రసాద్, మండల విద్యాశాఖాధికారి వెంకటసుబ్బయ్యలకు తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున పరీక్షలు నిర్వహించే సెంటర్లలో మంచినీటి సాకర్యాలు ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని తెలిపారు. ముఖ్యంగా ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు విద్యార్థులు చెల్లించాల్సిన ఫీజు బకాయిలు ఉన్నారన్నారు.విద్యా ర్థులకు ఇవ్వాల్సిన హాల్-టికెట్లు ఇవ్వకుండా మానసిక ఇబ్బంది లకు గురి చేస్తున్నారన్నారు.అటువంటి విద్యాలయాలపై శాఖాపర మైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు పరీక్షలు రాయకుండా ఆపే హక్కు ఎవరికి లేదన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు బకాయిలు విషయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనై పరీక్షలు సరిగా రాయడానికి వీలుండదన్నారు.బకాయిలు ఏమైనా ఉంటే టి.సి. ఇచ్చే సమయంలో తల్లి, తండ్రుల వద్ద వసూలు చేసుకొనే విధంగా చూడాలని తెలిపారు.

రైతన్నలకు అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి-కావలి: ఏపిలో నాడు, నేడు భవిష్యత్తులో ఇంకెప్పుడైనా రైతన్నలకు అండగా నిలిచే ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని, అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు.గురువారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ రైతన్నలకు గత వైసీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా మోసంచేసిందని, దీంతో ఆంధ్రరాష్ట్రంలోని రైతన్నలను జగన్ మోహన్ రెడ్డిను ఓడిం చేదుకు కంకణం కట్టుకొని,కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో,చంద్రబాబు నాయుడుపై విశ్వాసంతో భారీ స్థాయిలో కూటమి అభ్యర్థులైన తమను గెలిపించారన్నారు. వారి కోసం కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సి.ఎం.పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తున్నారన్నారు.ముఖ్యంగా నేడు మంచి ప్రభుత్వంలో వరి వేసుకొని మంచి పంటలు వేసుకునే సమయంలో నేడు పి.ఎ.సి.ఎస్.ద్వారా రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నారన్నారు. ల్యాండ్ కన్వర్షన్ ద్వారా రెట్టింపు ఛార్జీలు చెల్లించి నష్టపోతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా ఒకేసారి ఫీజు ఉండేలా చేయాలని అసెంబ్లీలో కావ్య క్రిష్ణారెడ్డి ప్రశ్నించగా, దానికి సాను కూలంగా రెవెన్యూశాఖామా త్యులు అనగాని సత్యప్రసాద్ స్పందించారు.

9 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి: స్థానిక కచ్చేరిమెట్ట లో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి ఏటా మార్చిలో బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయని తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా మార్చి 9 తేది నుంచి 15 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతు న్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ మేరకు గురువారం దేవస్థానం నందు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రహ్మోత్సవాల లో ప్రతిరోజూ జరిగే స్వామి వారి సేవ కార్యక్రమాలు గురించి తెలియజేశారు. భక్తులు స్వామివారి బ్రహ్మోత్స వాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కపకు పాత్రులు కావాల్సిం దిగా కోరారు. సమావేశంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అన్నవరం సత్య నారాయణ, నరహరి హరిబాబు, తిరివిధి ప్రసాద్ , తిరివిధి వీర బ్రహ్మయ్య, ఆలయ అర్చకులు బుర్ర శేషాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

టెక్నోపల్స్ 2కె25 బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం టెక్నో పల్స్ 2కె25 బ్రోచర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పి ,వి ,ఎన్ ,రెడ్డి మాట్లాడుతూ టెక్నోపల్స్ 2కె25 వల్ల సాంకేతిక విద్యలో విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో దేశవ్యాప్తంగా సుమారుగా 100 కాలేజీలు పైగా పాల్గొంటారని, బ్రాంచ్ వైస్ బెస్ట్ ప్రైస్ కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 22వ తేదీ జరుగుతుందని, పూర్తి వివరాలకు రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల వెబ్సైట్‌లో చూడవచ్చని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ఏఓ ఆర్‌వి రమణారెడ్డి, టెక్నో పల్స్ కన్వీనర్ డాక్టర్ దిలీప్ కుమార్, అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ వితరణ

ప్రజాశక్తి-కలిగిరి :స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాల కుమ్మరకొండూరులో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సరస్వతీదేవి పూజ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిధిగా విశ్రాంత ప్రధానోపా ద్యాయులు షరాబు సత్యనారాయణ పాల్గొని పాఠశాలకు షుమారు 7000 రూపాయలు విలువ కలిగిన మైక్ సెట్ బహూకరించారు. అదేవి దంగా 10వ తరగతి చదువు తున్న విద్యార్థు లకు ఎస్.ఎస్.సి.పరీక్షలకు సంబం దించి పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ సైన్స్ టీచర్ ఎం.ఉమామహేశ్వరశర్మ పరీక్షలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు సూచించారు.

మహిళలకు రిజర్వేషన్ కల్పించే చట్టం చేయాలి'

ప్రజాశక్తి-కావలి ఈనెల 8 వ తేదీ 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం ' సందర్భంగా ఏళ్ల తరబడి పెండింగ్‌లోని "మహిళా రిజర్వేషన్ బిల్లు" ను ఆమోదించి చట్టరూపంలోకి తీసుకురావాలని ప్రముఖ మహిళా సామాజిక కార్యకర్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకల కొండ శారద కోరారు.తక్షణమే చట్టసభల్లో 33శాతం మాత్రమే కాదు, 50శాతం మహిళలకురిజర్వేషన్ కల్పిస్తూ ప్రతిపాదించబడిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు చట్టరూపంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు." బేటీ బచావో - బేటీ పడావో !"అని నినదించింది చిత్తశుద్ధి తోనే అయితే ., తక్షణమేప్రత్యేక సమావేశం నిర్వహించి, మహిళా రిజర్వేషన్ బిల్లును, అన్ని రాజకీ య పార్టీలునూరుశాతంబలపరచి చట్టరూపంలోకి తీసుకు రావాలని కోరారు.

సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

సర్వేలను పూర్తి చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సర్వేలను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ అన్నారు. గురు వారం. ఆత్మకూరు మండల ంలోని కరటంపాడు సచివాలయం సిబ్బం దితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం స్థితిగతులను గుర్తించి పేదరికంలో ఉన్న కుటుంబాలకు అందిం చాల్సిన పథకాల గురించి మదింపు చేసుకోవడానికి ఉపయోగపడే సర్వే ఇప్పటి వరకు 86శాతం పూర్తి చేయడం జరిగింది. మిగిలిన 14 శాతం కూడా త్వరి తగతిని పూర్తి చేయవలసినదిగా సచివాలయ సిబ్బందికి సూచించారు. అదేవి ధంగా వర్క్ ఫ్రం హోం సర్వే కూడా వెంటనే పూర్తి చేయవలసిందిగా తెలిపారు. అనంతరం కరటంపాడు సచివాలయ పరిధిలో జరుగుతున్న సర్వేలను ఎంపీడీఓ పరిశీలించి సిబ్బందికి త్వరగా పూర్తి చేయవల సిందిగా ఆదేశించారు. ఎంపీడీఓ వెంట పంచాయతీ కార్యదర్శి షఫీ, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

యువత ఆర్థిక పురోగతి సాధించాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: యువత ఆర్థిక పురోగతి సాధించాలని టిడిపి యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని గంగపట్నంగ్రామంలో మీనాక్షి ప్రీ ప్రాసెసింగ్ ప్లాంట్ ను టిడిపి దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ప్రారంభించారు. కూటమి నేతలు పొన్నబోయిన చెంచు కిషోర్ బాబు, గుడి హరికుమార్ రెడ్డి, డాక్టర్ అన్వేష్ గట్టులతో కలిసి ప్రీ ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్లాంటును ప్రారంభించారు. అనంతరం ప్లాంట్ నిర్వాహకులు అశ్వక్, నాయబ్,ఖలీల్,సుధాకర్ లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఇటువంటి యూనిట్ల ద్వారా ఉపాధి పొంది ఆర్థిక పురోగతి సాధించాలన్నారు. యువత వారికి ప్రావీణ్యత ఉన్న రంగాలలో రాణించాలన్నారు. కార్యక్రమంలో దాసరి విజయ్ కుమార్, గుండాల మాధవరెడ్డి, బోద్దుకూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు కమిటీలకు తెలియకుండా పాల్గొంటే శిక్షార్హులే

ప్రజాశక్తి-ఉదయగిరి తెలుగు బాప్టిస్ట్ చర్చి ప్రాపర్టీలో కోర్టు కు ఉత్తర్వులు కమిటీ సభ్యులకు తెలియకుండా పాల్గొంటే చట్టపరమైన శిక్ష అర్హులేనని పిఎబిసి లా అధికారి కాకి. శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానిక పట్టణంలోని ఎబిఎం తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆవరణంలో సమావేశం ఆఫ్ తెలుగు బాప్టిస్ట్ చర్చి ఉదయగిరి పోల సమాజం కమిటీ సభ్యులతో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎబిఎం చర్చి ఆస్తులతో ఎవరికి సంబంధం లేదన్నారు. కావలికి చెందిన పిఎబిసి కు నెల్లూరుకు చెందిన ఎస్ టిబిసి సంఘాలకు మాత్రమే ఎబిఎం ఆస్తులు, చర్చిలు, ఆర్ఫనైజులు, విద్యా సంస్థలు పరిధిలో ఉంటాయన్నారు. ఇటీవల కొందరు తమకు అనుకూలంగా తీర్పు వచ్చినట్లు తహశీల్దార్, రిజిస్టర్, పోలీసులను కలవడం జరిగిందని అలాంటి వారిపై లీగల్ గా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోర్టు ద్వారా నూతన కమిటీ ఏర్పాటు ద్వారానే చర్చిల ఆస్తుల పై చర్యలు ఉంటాయని అప్పుడు దాక పిఎబిసి వారికి తప్ప ఇతరులకు వాళ్లకు ఎలాంటి హక్కు లేదని అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వేతనాలు ఇవ్వండి సారూ..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లకు సకాలంలో వేతనాలు అందలేదని పత్రికాముఖంగా ఆవేదన చెందారు. పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ...మాకు జీతాలు రాలేదని ఇదేమిటి అని అడగగా వర్క్ పెర్ఫార్మన్స్ లేదని ఉపాధి హామీ అధికారులు తెలియజేయడం జరిగిందని వాపోయారు. ఇదే విషయాన్ని సంబంధిత అధికారులను, మండల అభివృద్ధి అధికారిని ప్రసన్నకుమారిని వివరణ అడుగగా మండలంలో విధులు నిర్వహించిన కారణంగా జీతాలు పెట్టకుండా ఆపామన్నారు. మూడు నెలల నుంచి వారు ఉపాధి కూలీలకు పనులు కూడా పెట్టడం లేదని తెలియజేశారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి.

జనసేన పార్టీ ఆవిర్భావ సభ మార్చి 14 న పిఠాపురంలో పండగ వాతావరణంలో జరపడానికి పార్టీ అధ్యక్షుడు , ఏపీ ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ నిర్ణయించిన సందర్భంగా గురువారం కావలి నియోజక వర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. మండల అధ్యక్షులు, జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికుల ఆధ్వర్యంలో జనసేన ఆవిర్భావ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మార్చి 14న జనసేన పార్టీ 21 కి 21 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకొని, 100శాతం స్ట్రైక్ రేటు సాధించి, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించారు.కార్యక్రమములో కావలి టౌన్ వీరమహిళలు, ఉపాధ్యక్షుడు, వార్డ్ అధ్యక్షులు, అల్లూరు, రూరల్, దగదర్తి; బోగోలుమండల అధ్యక్షులు, మత్స్యకార కమిటీ సభ్యులు, రాష్ట్రకార్యదర్శి, నాయకులు పాల్గొన్నారు.

ఒంగోలు రెండవ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో

CC.NO.154 /2018

Between:
శ్రీ వెంగమాంబ Auto Mobile Financiers (STFC) Rep. by its Sole Proprietor by name
నల్లపాటి వీరాంజనేయులు.....పిటిషనర్/కంప్లైనంట్
Vs
Rajeeva Auto Finance
Rep. by its Proprietor by name
మేదరమెట్ల వెంకటేశ్వర నాయుడు
Resident of Door No.26-2-204, Thyagaraja Nagar, Vedayapalem, Nellore Town-4, SPSR Nellore District
...రెస్పాండెంట్/ముద్దాయి

పై నెంబర్ కేసు నందు కోర్టు వారు రెస్పాండెంట్ అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నారు. కనుక కోర్టువారు మీహాజరు నిమిత్తం కేసును తేది 11-03-2025కి వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజున మీరు స్వయంగా గాని లేదా మీ లాయరు గారి ద్వారా గాని ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున కేసును తీర్మానించెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది: 11-03-2025

ఇట్లు
పెండ్యాల శివహరి BA, L.B.L
అడ్వకేట్
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

నా క్లైంట్ అయినా **చింత వెంకటేశ్వర్లు,** తండ్రి **వెంకట్ రెడ్డి,** కోవూరు శాంతినగర్‌లో నివాసం ఉంటున్నాను. నాకు సంబంధించిన డాక్యుమెంట్లు జిరాక్స్ కొరకు షాపు వద్దకు పోవుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. **రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 479/2005** కోవూరు మండల పరిధిలోని పడుగుపాడు గ్రామ పంచాయితీ **సర్వే నెంబర్ 210/1** భార్గవి లేఅవుట్ లోని 33 అంకణములు గల ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. ఈ ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలిపి తగిన పారితోషకం పొందగలరు.

దేవరపాటి సుధాకర్ రెడ్డి
కోవూరు, శాంతినగర్, మూడో వీధి
కోవూరు మండలం, నెల్లూరు జిల్లా.
ఫోన్ నెంబర్: 9966437923

CHANGE OF NAME

I, Kota jitendra (Old Name), Resident at D.No.22/86, Big Bazar, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as
Kota Jithendra
(New Name)
S/o Kota Madhusudhana Rao

మహారాజశ్రీ గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P.No: 31 / 2024

షేక్ గౌస్ పీర్ ... పిటిషనర్
V/s
1. కొళ్లు హరినాథ్
2. సమయం ప్రసాద్
3. సంకల్ల వైదేహి
4. బండేరు ధన లక్ష్మి
5. పి దిల్షాద్
6. ఎస్.డి కాలేషా
7. దిగ్గిశెట్టి నిర్మల
8. ముడి ముక్కు హరి నాథ్
9. పింగాణి హరి ప్రసాద్ రెడ్డి
10. SD. రఫీ
11. SK.యాజ్ దాన్
12. మామిడి వీర స్వామి
13. SK.కాలేష్
14. తాటి కోటయ్య
15. దండోలు శ్రీనివాసులు రెడ్డి
16. M/s కె.కె. ఫైనాన్సియర్స్ rep.by శ్రీనివాసులు రెడ్డి
17. M/s కె.సి. ఫైనాన్సియర్స్ rep.by జగన్నాధ రెడ్డి
18. M/s ఓం సాయిరాం ఫైనాన్సియర్స్ rep.by ప్రభాకర్ రెడ్డి ... రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

పై నెంబరు ఐ.పి. లో పిటిషనరు తనని దివాలాదారునిగా నిర్ధారించమని కోరుతూ పైన తెలిపిన కోర్టులో డేటార్ ఐ.పి.నెం.31/2024 ను దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి. విషయమై ఎవ్వరికైన ఎటువంటి ఆక్షేపణలు ఉన్నచో అట్టి వారు తేదీ: 18-03-2025న ఉదయం 10.30 గం॥లకు పై కోర్టు నందు వ్యక్తిగతముగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేనట్లుగా మీ పరోక్షముగా తీర్మానించబడును.

ఇట్లు
సి.వి.వి సాయి వర ప్రసాద్, బి.ఎ., బి.ఎల్.,
పట్నం. శ్రీనివాసులు, ఎం.కామ్., ఎల్.ఎల్. బి.,
పిటిషనరు తరుపు న్యాయవాదులు
వెంకటగిరి